


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 393 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 16 ఏప్రిల్ 2025 | వెల : 4/-


# క్యాతనపల్లి వాసుల దశాబ్దాల కల నెరవేరిన వేళ





క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన పెద్ద పల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**క్యా తనపల్లి ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ప్రతినిధి సింగరేణి ప్రాంతానికి ఆయుపట్టుగా నిలిచిన రామకృష్ణాపూర్ ప్రాంతం గత దశాబ్దాల కాలంలో సింగరేణి భూగర్భ గనులతో సింగరేణికే తల మానికంగా నిలిచింది ఎంతో మంది ప్రజలకు జీవనోపాధిని కల్పించింది కాలానుగుణంగా రామకృష్ణాపూర్ లో భూగర్భ గనులు మూసివేయడంతో ఈ ప్రాంతాన్ని నమ్ముకున్న ప్రజలు ఇదే ప్రాంతంలో నివసిస్తూ మంచిర్యాల పట్టణంలో జీవనోపాధికై వివిధ పనుల కోసం నిత్యం వేల సంఖ్యలో మంచిర్యాలకు రాకపోకలు సాగిస్తుంటారు ఈ క్రమంలో క్యా తన పల్లి రైల్వే గేటు వారికి తీవ్ర ఆటంకంగా మారేది ట్రాక్ మరమ్మత్తు పనులతో కొన్ని రోజులపాటు గేటు మూసి వేయడంతో ప్రజలు మంచిర్యాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు అత్యవసర సమయాల్లో రోగులను తరలించడానికి గేటు తీవ్ర సమస్యగా మారేది, గేటు దాటే సమయంలో ఎంతమంది ప్రజలు రైలు ఢీకొని చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి ప్రజలు ఎంతో కాలం నుండి రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం పోరాటాలు చేసిన అనంతరం బ్రిడ్జి నిర్మాణానికి 2013లో శంకుస్థాపన చేయడం జరిగింది గత ప్రభుత్వంలో దశాబ్ద కాలం పైగా పనులు నత్తనడకన సాగాయి ఒక దశలో బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందా లేదా మనం బ్రిడ్జి నిర్మాణం ని చూస్తామా లేదా అనే అనుమానం ప్రజల్లో నెలకొంది ఆ తర్వాత ఏర్పడినటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయడానికి 15 నెలల సమయం తీసుకోవడం జరిగింది ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుని మంగళవారం ఉదయం ప్రారంభానికి నోచుకుంది క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది. క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం ఎంతో సంతోష పడింది పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు కరోనా సమయంలో నిలిచిన అజ్నీ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారుఅలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పటికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టోల్ గేట్ విషయంలో జోక్యం చేసుకోండి

జిల్లా కలెక్టర్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి విజ్ఞప్తి

**నేరేడు చర్లబీ ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** టోల్గేట్ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ చిల్లేపల్లి వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో అలాగే సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సందర్భంగా టోల్గేట్ సంబంధించిన యాజమాన్యం వారు స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పత్రికా విలేకరుల సాక్షిగా గరిడేపల్లి నేరేడుచర్ల పాలక వీడు సబ్ ఇన్స్పెక్టర్ల సాక్షిగా అఖిలపక్షం నాయకుల ముందు ఒప్పుకొని ఆ మర్నాడు ప్లేట్ ఫిరాయించిన యాజమాన్యం వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంటి వద్ద నుంచి టోల్గేట్ వరకు 60 కిలోమీటర్ల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సాక్షాత్తు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్లో ప్రకటించినప్పటికీ అందుకు సంబంధించిన జీవో విడుదల చేయకపోవడం విస్మయం కలిగిస్తోందని జిల్లాకు... రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు... ఎంపీలపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో టోల్గేట్ నిర్వహించిన మాదిరిగానే ఇప్పుడు కూడా 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని టోల్గేట్ దగ్గర ఉండాల్సిన అన్ని రకాల సౌకర్యాలు త్రో వెహికల్స్ అంబులెన్స్ రెస్ట్ రూములు వాష్ రూమ్ లతో పాటు పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పదవి విరమణ చేసిన మాతంగి ప్రభాకర్ రావు దంపతులను గులాబీల గజమాలతో ఘనంగా సత్కరించిన సుతారి శ్రీనివాసరావు

వైయస్ ఆర్ కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి.




**హుజూర్ నగర్: ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** హుజూర్ నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్నేహశీలి ,సౌజన్య మూర్తి, ఉత్తమ ఉపాధ్యాయులు, సామూహిక సేవా తత్పరుడు, మానవతావాది, విద్య రత్న ,దళిత రత్న అవార్డు గ్రహీత మాతంగి ప్రభాకర్ రావు పదవి విరమణ వీడ్కోలు మహోత్సవం నియోజకవర్గ స్థాయిలో అక్షర సన్మానోత్సవం శాలువా, పూలమాలలతో మంగళ వారం ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది కొనియాడారు .అటువంటి వృత్తిలో కొనసాగి పదవి విరమణ చేస్తున్న మాతంగి ప్రభాకర్ రావు దంపతులను కొనిఆడుతూ ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థులకు తన వంతు సేవలందించారని. పాఠశాల అభివృద్ధిలో పాల్గొని తనవంతు కృషి చేసినారని తెలిపినారు.

## ఇండియన్ టాలెంట్ సైన్స్ ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయిలో దుర్గా భవాని స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**హుజూర్ నగర్బీ ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి మార్చి నెలలో ఇండియన్ టాలెంట్ సైన్స్ ఒలంపియాడ్ నిర్వహించి న టాలెంట్ టెస్టులో దుర్గాభవాని స్కూలుకు చెందిన విద్యార్థులు యంమహి కిరణ్ 7 వ తరగతి , గణితం విభాగంలో స్టేట్ 9వ ర్యాంకు మరియు నగదు బహుమతి గెలుచుకున్నాడు. మరియు సైన్స్ విభాగంలో యస్ ప్రణీత 7 వ తరగతి స్టేట్ 12వ ర్యాంకు మరియు ఎక్స్ లెన్స్ మెడల్ అవార్డు సాధించింది. వీరి ఇరువురిని పాఠశాల చైర్మన్ గెల్లి రవి అభినందించారు. ఈ యొక్క అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గెల్లి రవి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఇటువంటి పోటీ పరీక్షలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈయొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఇంచార్జీ సరిత సబ్జెక్టు టీచర్స్ ప్రకాష్, రాకేష్,పి ఈ టి నాగు రాకేష్, శ్రీను, భాష, గురువయ్య, నాగమణి, కవిత విజయలక్ష్మి, విజ య నాగేశ్వరి సౌజన్య కుమారి కరిష్మా కరుణశ్రీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ దామోదర్ యాదవ్ ఆపన్న హస్తం

- రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత



**ధర్మారం, ఏప్రిల్ 15 (సూర్యరేఖ):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బానోతు చందు నాయక్ కుమారుడు బానోతు రామ్ చరణ్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కాలుకు తీవ్ర గాయాలై కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ వెంటనే స్పందించారు. వారిది పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కోసం కొలుముల ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామ ఫౌండేషన్ ఇంచార్జ్ పులకొల్ల లింగమూర్తి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటుంబానికి తనవంతు ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచిన ఎన్ఆర్ఐ దామోదర్ యాదవ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం





**నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం..**
**హాజరైన తాహసిల్దార్,ఎస్సై**

**రామాయంపేట,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని నిజాంపేట సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్ కొనియాడారు. మంగళవారం నిజాంపేట మండల కేంద్రంలో తుప్రాన్ వివిఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మళ్లీ నిజాంపేట మండలంలో కొనసాగిస్తే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా నిజాంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఉమేష్ రఘు ప్రసాద్,సాయి సురమి, అభినవ్, చంద్రశేఖర్,అరుణ్ కాంత్ రెడ్డి,ప్రణీత,చరిత్ర శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు.ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ,మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి,మద్దెల సత్యం దామోదర్ రావు,లక్ష్మణ్ యాదవ్,వంగరీ కైలాస్ తోట శ్రీనివాస్, మాధవరెడ్డి తిరుపతి, జి.స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిపల్లి అమర సేవారెడ్డి,పంజ మహేందర్, సుధాకర్, నరేందర్, వినయ్ గౌడ్, తిరుపతి,మహేష్,తమ్ములి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హస్నాబాద్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





**అందోల్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)**హస్నాబాద్ గ్రామంలో 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో తాజా మాజీ సర్పంచ్ పుర్ర హనుమంత్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు యాదవ్ ముదిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్,బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు నాగరాజ్ ముదిరాజ్ దళిత సంఘాల నాయకులు రాములు నాగరాజు,రాజు రాములు వీరయ్య మేదరి రాజు, పడకంటి రాజు యువకులు పెద్దలు తదితరులు హాజరై అంబేద్కర్ కు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం ఘనంగా పురవీధుల గుండా ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోని దుర్గాభవాని దేవాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్దకు డప్పు చప్పులతో అట పాటలతో నృత్యాలు చేసుకుంటూ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ఆడపడుచుల పాటలతో జై భీమ్ జై జై భీమ్ అంటూ నినాదాలతో అంగరంగ వైభవంగా పండగ జరుపుకున్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

**చేగుంట మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క సాయిబాబ**



**చేగుంట,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేగుంట బక్క సాయిబాబ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే మండల కేంద్రమైన చేగుంట అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నావని తెలిపారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలలు పట్టిందని వివరించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ దేశం కోసం దేశ ప్రయోజనాల కోసం సాక్షిత సాక్షులుగా దేశానికి అనుకూలంగా దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారు రాశారు.కానీ కులము మతము అని అనకుండా వారు రాశారని తెలిపారు. ఈయన రాసిన రాజ్యాంగంతోని చాలామంది తలరాతలు మారాయని,ఓటు హక్కు కూడా కల్పించారు.గుడికి బడికి దూరంగా ఉన్న ప్రతి ఒక్కరి డాటా తీసుకువచ్చి వారి అందర్నీ తీసుకొచ్చి చదివించిన నేత డాక్టర్ అంబేద్కర్ చీకటిలో ఉన్న ప్రతి ఒక్కరికి దారి చూపించిన బాబా సాహెబ్ అంబేద్కర్ మేము అందరం నివాళులర్పిస్తున్నాం అని మనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన విట్టల్ రెడ్డి




**అందోల్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** సాధారణంగా భారతదేశంలో పుట్టడం మన అదృష్టం అని.! డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత గడ్డపై పుట్టడం. భారతదేశ అదృష్టంగా భావించవచ్చు.! ఎందుకంటే ఆయన మామూలు వ్యక్తి కాదు.. మహోన్నత భావాల శక్తి.!ఆయన జీవితం కన్నీటి సంద్రం..! ప్రతి రోజూ పోరాటాల మయం..!చుట్టూ అవమానాలు హేళనలు చేసే సమాజం.. అంటరానివాడిగా ముద్ర ఏం చేద్దామన్నా సమస్యే ఒక్క అడుగు ముందుకు వేసేలోపు వెనక్కి లాగేసేలా వంద అడుగుల కుటిల యత్నాలు.అలాంటి చోట... అన్నింటినీ మౌనంగా భరిస్తూ,పర్వతమంత సహనంతో మెలగుతూ...ఉలి చెక్కిన శిల్పంలా తనను తాను మలచుకుంటూ...రాజ్యాంగ నిర్మాతగా మారి...ఈ దేశానికి సరైన దిశా నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రాంజీఅంబేద్కర్ దీనజనుల కోసం పోరాడి వారి అభ్యున్నతికి కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జై శ్రీరామ్ నినాదాలతో బైక్ ర్యాలీ..



**అందోల్,ఏప్రిల్ 12 (సూర్యరేఖ)** రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్రను నిర్వహించారు. కులామతాలకు అతీతంగా భారీ సంఖ్యలో ప్రజలు యువకులు పాల్గొని జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ నినాదాలతో ఘనంగా పండగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్న బగిలి బస్వరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం చేసే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న బగిలి బస్వరాజ్ పాటిల్,సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్,ఉమ్మడి మెదక్ జిల్లా డిసియంయస్ మాజీ చైర్మన్ సిద్దప్ప పాటిల్,పట్లోల సుదర్శన్ రెడ్డి, పట్లోల అంజిరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ కృష్ణ,బగిలి జగదీశ్వర్ పటిల్,గొల్ల బసంతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కల్గొండ,బర్దిపురం మాణిక్యం,కృష్ణ, విట్టల్,రవి బోయిని శ్రీను,రాజు,మనయ్య,గొల్ల శేఖర్ హనుమాన్ యూత్ గ్రామ పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జంగి కె కాశీనాత్ జన్మదిన వేడుకలు..



**అందోల్,ఏప్రిల్ 14 (సూర్యారేఖ)** రాయికోడ్ మండలంలోని జంగి కె గ్రామానికి చెందిన కాశీనాత్ జన్మదిన వేడుకలు తిరుమల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అభిమానులు, స్నేహితుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మనసారా కోరుకుంటు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని పలువురు దివించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్,సంతోష్ పాటిల్,ఒగ్గు నాగరాజు అశోక్ దశరథ్, పవన్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కూతురు వివాహానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఈ నెల 20 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంగళవారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అందజేసి వివాహానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషకర పోస్టులు పెడితే చర్యలు తప్పవు

**సోషల్ మీడియాను చెడుకు ఉపయోగించొద్దు..**
**వాట్సాప్,ఇన్ స్టాలో వచ్చే పుకార్లను నమ్మొద్దు..**
**నిబంధనలకు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు...**
**యువత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని నడుచుకోవాలి..**
**రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్..**

**రామాయంపేట,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ప్రజలు,యువకులు,ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫోటోలు మార్ఫించేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్,పోస్టులు పెట్టవద్దని,అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ హెచ్చరించారు. ఇందుకోసం ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు,ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన,షేర్ చేసినా వారి సమాచారాన్ని రామాయంపేట సర్కిల్ కార్యాలయం కంట్రోల్ రూమ్ వాట్సప్ నెంబర్ కు 87126671 00 తెలియజేయాలని,అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ టెక్నాలజీ యుగంలో వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్,ఇన్స్టాగ్రామ్ ద్వారా సమాచారము క్షణాల్లో కొన్నిలక్షల మందికి చేరుతుందని,పంపించే సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను మంచి మంచి కార్యక్రమాలకు ప్రజలను యువతను చైతన్యపరిచే విధమైన పోస్టులు చేస్తూ మంచితనానికి ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత వారి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకో వాలని,సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# మీర్పేట్ హెచ్ బికాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం





**ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**
**ఛైర్మన్ గా సప్పిడి జ్యోతి,ధర్మకర్తల ప్రమాణ స్వీకారం**

**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందు ముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ గా సప్పిడి జ్యోతి,ధర్మకర్తలుగా రాయిని ఉదయ్ కుమార్ గుర్రాల ఎల్లమ్మ ,అనిల్ కుమార్ నల్లగొండ సమ్మయ్య,కూరల మల్లికార్జున్, భానూరి నవీన్ గౌడ్, లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో వెంకటరెడ్డి ఇన్స్పెక్టర్ ప్రణీత్, సీతారామరెడ్డి బొంతు శ్రీదేవి సింగిరెడ్డి ధన్ పల్ రెడ్డి అంజిరెడ్డి డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య,కాశెట్టి ప్రసాద్ సాయి కిరణ్ గౌడ్, భూపాల్ రెడ్డి నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం





**పనులను పరిశీలించిన రజితాపరమేశ్వర్‌రెడ్డి పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ పనులు పూర్తయితే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అధ్యక్షులు లెక్కల అంజి రెడ్డి తుమ్మల దేవిరెడ్డి సురేష్ సుమన్ శర్మ,,రత్నం తుమ్మల రాజేందర్ రెడ్డి, చంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి రమణరెడ్డి లక్ష్మరెడ్డి బిక్షపతి,అంజయ్య గౌడ్ భీమయ్యబిక్షంరెడ్డి, బొమ్మాజి నరేందర్ నర్సింహా నరేష్ గౌడ్, ఉపేందర్ చింతకింది శ్రీనివాస్ గర్దాసు వెంకటేష్ నాగునాయక్ గణేష్ సురేష్ యాదవ్ జంగారెడ్డి ప్రమోదా పీరంభి సుమలత సువర్ణ, బాలమణి,సిద్ధమ పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ నియామకం..




**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా,చిలకానగర్ డివిజన్ మాల సంఘం అధ్యక్షులుగా,మెడికల్ రంగంలో సేవకుగాను గతంలో డాక్టరేట్ అందుకోగా మంగళవారం ఆయన ఆయన సేవను గుర్తించి అల్లి బిల్లి మహేందర్ కు జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నరసింగరావు,ల చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ...అంబేద్కర్,పూలే ఆశయాలతో ముందుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొంగరి రామచంద్రం,జరుక సుదర్శన్, అల్లూరి తామస్,రాజు,దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యులు షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొంద్ర రాములు,పడిగం రాంనర్సయ్య,దేవుళ్ళ పురుషోత్తం,పొడిసెట్టి,కృష్ణ ఆంజనేయులు,సుందర్ ,శ్రీనివాస్,రవి,మంచినీళ్ల శ్రీనివాస్,కనకరాజు,అనిల్ హరీష్ అభినందనలు తెలుపుతూ మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## డివిజన్ సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ వినతి..



**నాచారం,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)**డివిజన్ సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. నాచారం డివిజన్ లో ప్రధానంగా ఎండాకాలంలో పటేల్ కుంట చెరువులలో పెద్ద ఎత్తున గుర్రపు డెక్క నిలిచి ఉండడంతో విపరీతమైన దోమల సమస్యతో నాచారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే చెరువులోని గుర్రపు డెక్క తొలగించాలని కార్పొరేటర్ కోరారు. హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు పనిచేయడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. అన్ని సమస్యలపై సానుకూలంగా జోనల్ కమిషనర్ స్పందించి అవసరమైన చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించడంతో పాటు నిధులు కేటాయిస్తానని కార్పొరేటర్ కు జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

## ఘనంగా ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. నాయకులు అభిమానులు జలీల్ పాషాతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,అభిమానులు, కాలనీవాసులు రబ్బానీ భాయ్,వాసిద్ అలీ, ఇస్మాయిల్,వాసీమ్,సతీష్,సొలొమోన్,లడ్డు, పండరి,మోసిన్ తదితరులు పాల్గొని జలీల్ పాషకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్టీలకతీతంగా, కులాల కతీతంగా దాదాపు రెండున్నర దశాబ్దాలకు పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జలీల్ పాషా మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహార కిట్లు పంపిణీ..





**ఉప్పల్,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా టీబి రోగులకు ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థ నిక్షయ్ మిత్రాగా నమోదు చేసుకొని వారి సహకారంతో మంగళవారం పౌష్టికాహార కిట్ల పంపిణీ చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ టి.బి డాక్టర్ రాజేశం మాట్లాడుతూ. మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని చెప్పారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరీ మాట్లాడుతూ...క్షయ వ్యాధిని నివారించడంలో ముందస్తు వ్యాధి నిర్ధారణ పూర్తి కాలం మందులు వాడటం చాలా ముఖ్యమని తెలియజేశారు.ప్రోగ్రాం ఆఫీసర్ టిబి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ...ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థకు పౌష్టికాహార కిట్ల పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా నిశ్చయమిత్ర ద్వారా దాతలు ముందుకు వచ్చి టిబి బారిన పడిన రోగులకు న్యూట్రిషన్ కిట్ల అందించడంలో సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సత్యవతి,పీహెచ్సీ ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్యా ,శ్రీ అభిలాష్ స్టేట్ ప్రాజెక్ట్ లీడర్ ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్, శ్రీనివాస్,వాసు ప్రసాద్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ టీబీ సెల్,బి.వెంకటేశ్వర రెడ్డి,ఎంపి హెచ్ఈఓ,హెల్త్ సూపర్వైజర్ బోగ ప్రకాష్,డిస్ట్రిక్ట్ టీబీ స్టాఫ్,పీహెచ్ సి ఉప్పల్ ఎస్టిఎస్ శాదిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర

**రామంతాపూర్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఏఐసీసీ పిలుపు మేరకు "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ "కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి "రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర "నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ డివిజన్ కోర్డినేటర్ బజారు జగన్నాథ్ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ పసుల లూకాస్,తుమ్మల దేవిరెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి,భాస్కర్,మహంకాళి రాజు ముదిరాజ్ ,గండు భాస్కర్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,నాగేశ్వర్ రావు,మధు బాబు సుధాకర్ అలీం సురేందర్ రెడ్డి,బిక్షపతి చారి బ్రహ్మ చారి నాగరాజ్,వెంకట్ రెడ్డి,గౌరిగ మహేష్ అన్వర్ నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ వెంకటేశ్వర్ రావురామ్ రాజయ్య గుప్తా శ్రీధర్ కాజా మౌలానా,కంచెమీద శ్రీను కావాలి రాజు బొడిగ మల్లేష్ వెంకటేష్ గుప్తా ప్రసాద్ శ్రీధర్ శోభనబాబు,మానధర్ రావు జాకీర్ రాములు




నిరంజన్ రావు అరవింద్ భాస్కర్ సీను సిడి వెంకట్,ప్రశాంత్ రెడ్డి,బాకారం అరుణ్ కుమార్ మాశెట్టి రాఘవేందర్ హనుమంత్, కిషన్ రెడ్డి మల్లు బాయ్,సీసీ రెడ్డి పుష్ప గీతపుష్ప లీల నర్మద సుజాత విజయ్ లక్ష్మి సరిత చిటెపు రామ్ రెడ్డి,మీనంపల్లి కిషోర్ సుబ్బారెడ్డి చింత కింద శ్రీనివాస్ భీమయ్య ఉపేందర్ గీర్దార్ వెంకటేష్ భూపాల్,రేణుక కవిత సుశీల వజ్రమ్మ మమత రాణి తిరుపతి వీరప్ప సురేష్ రామ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి పోటీలలో రాణించిన విద్యార్థులు





**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆన్ లైన్ క్విజ్ లో వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనడంతో విజయవంతం కాగా మంగళవారం వ్యాసరచన, చిత్రలేఖనం,పాటల పోటీలు జరిగాయి.సమసమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ జరిగింది.వ్యాసరచన పోటీలో జి.కళ్యాణి,ఎండి సనా,టి.నవ్యశ్రీ,లు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ చిత్రలేఖనంలో జి.స్నేహ,జి.మాధవి ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ పాటల పోటీలలో ఎం.గాత్రిని, విజయలక్ష్మి బహుమతులు సాధించారు.విజేతలకు విన్నర్స్ పబ్లికేషన్స్ నుండి డా.ప్రసన్న హరికృష్ణ సౌజన్యంతో విలువైన పోటీపరీక్షల విలువైన పుస్తక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వక్తలు అంబేద్కర్ తత్త్వంపై ప్రసంగించగా పలువులు పాటలతో అలరించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓజె విశ్వనాథ్ కుమార్,రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్,లు సమన్వయ పరచగా సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అకడమిక్ కోర్డినేటర్ కె.గీత,డా.సిహెచ్ సత్య నారాయణ, డా.జి.తిరుపతయ్య,డా.ఎస్. యమున డా.విశ్రీని వాసరావు,డా.ఆర్ చంద్రసాగర్ డా.పి.వెంకటే శ్వర్లు కె.అరుణ పర్వీన్,జి.మమత, జిశ్రీదేవి భాగ్యరేఖ,షకీలా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో జై బాపు..జైభీమ్. కార్యక్రమం.

కైలాస్ శ్రీనివాస్



**కామారెడ్డి,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** తాడ్వాయి మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ సూచన మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పాల్గొన్న ముఖ్య అతిథి డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుగునాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ మహిళలు పాల్గొన్నారు.

## విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం..



**మందమర్రి,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17వ తేదీన మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కీళు మోకాళ్ల నొప్పులు,బిపి, షుగర్, పక్షవాతం అజీర్ణం మలబద్ధకం అస్తమా స్త్రీ సంబంధిత,దీర్ఘకాలిక వ్యాధులకు గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద,హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి అధికారులు తెలిపారు.

## రిఫ్రెషర్ కోర్స్ పూర్తిచేసిన డాక్టర్ కాంపల్లి శంకర్..

**హర్షం వ్యక్తం చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ అధ్యాపకులు**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ వారు నిర్వహించిన మూడవ ఆన్లైన్ రిఫరెన్సర్ కోర్స్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ పై రెండు వారాలపాటు శిక్షణ పొంది వారు నిర్వహించిన పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి ఏ గ్రేడును సాధించడం జరిగింది.రిఫ్రెషర్ శిక్షణ అనేది అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ రంగంలో నైపుణ్యాలు,పరిజ్ఞానాన్ని మార్చిన ప్రమాణానికి నవీకరించే ఉద్దేశ్యంతో లేదా ఉపయోగాల కొరత కారణంగా ఎటువంటి ముఖ్యమైన నైపుణ్యాలు లేదా జ్ఞానాన్ని కోల్పోకుండా ఉండేలా అవకాశం కల్పించే ఉద్దేశ్యంతో ఇప్పటికే అర్హత ఉన్న లేదా గతంలో సమర్థుడిగా అంచనా వేయబడిన వ్యక్తి తీసుకున్న రీట్రైనింగ్ యొక్క ఉద్దేశంతో డాక్టర్ కాంపల్లి శంకర్ ఏ గ్రేడ్ సాధించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి,ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,బొంకూరి అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ కాంపల్లి శంకర్ ని అభినందించారు.రిఫ్రిషియేట్ కోర్సులో ఏ గ్రేడ్ సాధించడం పట్ల ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ షికా గుప్తా,ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ అలోక్ కుమార్,ప్రొఫెసర్ సిమ్రిత్ కౌర్, డాక్టర్ కాంపల్లి శంకర్ ని అభినందించారు.

# కాలనీవాసులు, సంక్షేమ సంఘాల సమన్వయంతోనే నేరాలను అరికట్టవచ్చు





**ఉప్పల్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో పోలీసుల సమన్వయ సమావేశం..**

**ఉప్పల్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాజీ ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కాలనీ పోలీసుల మధ్య సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పోలీస్ సిబ్బంది,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో జరుగుతున్న సైకిళ్ల, పెట్రోల్ దొంగతనాలకు, మందుబాబుల ఆగడాలకు పార్కులలో గంజాయి సేవించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న విషయంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు పోలీసు వారికి పెట్రోలింగ్ సరిగ్గా జరగట్లేదని కాలనీలలో సైకిల్ దొంగతనాలు పెట్రోల్ దొంగలించడం కన్స్ట్రక్షన్ సైట్ ల వద్ద స్టీల్ ఎత్తుకెళ్లడం లాంటివి జరుగుతున్నాయని,వాటిని వెంటనే అరికట్టే విషయంలో అన్ని చర్యలు చేపట్టాలని, గతంలో జరిగే విధంగా పెట్రోలింగ్ విధానాన్ని తరచుగా ఏర్పాటు చేసి అరికట్టాలని పోలీస్ సిబ్బందిని కోరడం జరిగింది.సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ...కచ్చితంగా పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని,దొంగిలించిన సైకిల్ని వెంటనే పట్టుకునే అన్ని చర్యలు చేపడతామని, గంజాయిని అరికట్టే విషయంలో మఫ్టీలలో పోలీసులు తిరుగుతూ ఉన్నారని వారి పైన కఠిన పెడుతున్నామని తెలిపారు.25 కాలనీల సమైక్య అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...చిన్న చిన్న దొంగతనాలు అరికట్టకపోతే అవి మునుముందు పెద్ద దొంగతనాలకు దారితీస్తాయని పోలీసులతో పాటు సంక్షేమ సంఘం సభ్యులు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానిత వ్యక్తులను చూసిన వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని,అదేవిధంగా గంజాయి సేవించే వ్యక్తులను గమనిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి సోషల్ రెస్పాన్సిబిలిటీగా సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్,కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాతనపల్లి బ్రిడ్జి ప్రారంభమైంది..ప్రజానీకం మురిసింది





**రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ఎమ్మెల్యే వివేక్**

**రామక్రిష్ణాపూర్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నెరవేరింది..క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం మురిసింది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని మంగళవారం ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని,ఎమ్మెల్యేగా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వేలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే అ్న రైలును రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ. ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పటికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు,భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో



కొంత ఆలస్యమైందని తెలిపారు.వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం,బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినే జీలు,మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభి వృద్ధి పనులకు శ్రీకారం చేపడతామని తెలిపారు. అలాగే విద్యా,వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాలుగు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని,ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్,మాజీ చైర్మన్ జంగం కళ,వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,నాయకులు గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ,నీలం శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం..






**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా ఆదనాపు కలెక్టర్ సభావత్ మోతిలాల్,జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి మంగళవారం జన్నారం మండల సమైక్య కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం,సిసి బుక్ కీపర్,వివో అధ్యక్షులు,పీఏసీ చైర్మన్,అగ్రికల్చర్ ఏఈఓలు పాల్గొన్నారు.

## చేగుంట పోలీస్ స్టేషన్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు




**చేగుంట,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంటలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై సిద్దిపేట్ జిల్లా తోగుట మండల్ తుక్కాపూర్ గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు,పారిశ్రామికవేత్తలు ఎంత డబ్బైనా ఇస్తామని,ఎమ్మెల్యేలను కోనమని చెప్పారని ఈ సందర్భంగా తెలిపారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, కూల్చివేయడానికి ఆయన చేసిన వ్యాఖ్యలు,రాజ్య ద్రోహం కింద వస్తాయని,అత్తన్ని వెంటనే అరెస్ట్ చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కో-ఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు,కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక యూత్ ఉపాధ్యక్షులు సాయికుమార్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,బాలరెడ్డి,బాసరాజు,సబ్బని శ్రవణ్,

## రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా డీఈవో



**చేగుంట,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** నేడు రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి సమ్మేటివ్ పరీక్షలను పరిశీలించిన అనంతరం మధ్యా హ్న బోజనం పరిశీలించారు. విద్యార్థుల పరీక్ష పేపర్లు దిద్ది ఫలితాలను 23వ తేదీన చివరి పని దినం రోజు పోషకుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ఫలితాలను తల్లిదండ్రులకు అందించాలని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం బడిబాటలో విద్యార్థులను మరింతగ చేర్చుకోవాలని ఆదేశించారు.ప్రధానోపాధ్యాయురాలు గంగ భాయి,దేశపతి కృష్ణమూర్తి, సురేష్, గోవింద్, రాజశేఖర్,శంకర్,శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## చిరు బాల్యాన్ని అని చిదిమేస్తారా.?



**శివంపేట,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** పిల్లలు మారం చేశారని కాస్త దూరమనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వాహనం వారికి చేతికి ఇచ్చారా.? ఇక నుంచి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిందే తెలిసి తెలియని వయసులో మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలు కారణం అవుతున్నారు. నిండు ప్రాణాలు బలి తీసుకుంటున్నారు.మైనర్ బాలురు వాహన నడిపి దృశ్యాలు శివంపేట్ మండల కేంద్రంలో చాలా కనిపిస్తున్నాయి..దీనిని కట్టడి చేయాలని ఉద్దేశంతో పోలీసులు దిద్దిపాడు చర్యలు సిద్ధమయ్యారు.మైనర్లు వాహనం నడుపుతూ చిక్కితే వాహన యజమానిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని న్యాయస్థానంలో జరిమానా,జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. సదరు వాహనం రిజిస్ట్రేషన్ 12 నెలలు సస్పెండ్ చేశారు.సదరు మైనర్ 25 ఏళ్లు వచ్చే దాకా డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత ఉండదు.ఈ నేపథ్యంలో పిల్లలకు వాహనం ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి





**అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు..**

**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్15** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంగళవారం నియోజకవర్గం మైలార్దేపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ,రాజీవ్ గృహ కల్ప,దుర్గానగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీ సమస్యలు తెలుసుకునేందుకు పర్యటించి పరిశీలించారు.స్థానికంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,రాజీవ్ గృహ కల్ప బ్లాక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు,దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజ్ మాన్యువల్ కవర్స్ వ్యవస్థ పనులపై స్పందించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా వారు ఇబ్బందులు పడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ చిన్న పైప్ లైన్ డామేజ్ పనులు కూడా చేయకపోతే ఎలా అని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే చిన్న సమస్య పెద్దగా మారుతుందని, ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ఈ సమస్యలు ఉండవని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎంటమాలజీ సిబ్బందితో మాట్లాడి దోమల మురుగునీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని చెత్తను తీసివేయాలన్నారు.శానిటేషన్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రేణుక జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్ బబ్లు, మన్మోహన్ రెడ్డి సచిన్ శ్రావణ్ పాండు యాదవ్, పూజ నందిని శంకర్ రెడ్డి శేఖర్ రాకేష్,శానిటేషన్ ఎస్ఎఫ్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి..




**పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేయాలి..**

**మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఏప్రిల్15** భారత రాష్ట్ర సమితి పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమవుతుందని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరములో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంబరాల దినోత్సవం జరుపుకునే విషయం పై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువ నాయకుడు పీ.కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్యకర్తలకు కార్తీక్ రెడ్డి దశా దిశా నిర్దేశించారు.పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,స్థానిక నాయకులు అందరూ కలసి ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ నెల 27 వ తేదీన ఉదయమే నెక్నాంపూర్ కూడలిలో,అలాగే పుప్పాలగూడ ఎల్ఐసి కూడలిలో,మణికొండ పరిధిలోని పాత ఆంధ్ర బ్యాంక్ కూడలిలో, మర్రిచెట్టు కూడలిలో మొత్తంగా 4 చోట్ల పెద్ద ఎత్తున పార్టీ జండా కార్యక్రమం జరుపనున్నట్లు వివరించారు. అనంతరం ఓరుగల్లు గడ్డకు ఎలకతూర్తి గ్రామ కూడలిలో జరుగు పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుండి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు,ప్రతీ ఒక్క గులాబీదళ సైనికుడు కలసికట్టుగా పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు తెలిపారు.మేరకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ప్రజల్లో రజతోత్సవ సభతో నూతన ఉత్సాహం




**25 ఏండ్ల చరిత్ర ఆవిష్కృతం..**

**అతిపెద్ద సభగా కీర్తికెక్కాలి..**

**ప్రతి కార్యకర్త సైనికుడై పనిచేయాలి :**

**ప్రజలు బీఆర్ఎస్ వైపు తిరిగి చూస్తున్నారు..**

**రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 15** ప్రజల్లో రజతోత్సవ సభతో నూతన ఉత్సాహం రావడం ఖాయమని రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని తిరిగి బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభలో 25 ఏండ్ల పార్టీ చరిత్ర ఆవిష్కృతం కానున్నదని, దేశంలోనే అతిపెద్ద సభగా ఎల్కతుర్తి సభ నిలుస్తుందని ఆయన చెప్పారు.రజతోత్సవ మహాసభకు ప్రజలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా,నేడు కాంగ్రెస్ పాలనలో అధోగతి వైపు సాగుతున్నదని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ మరిచిపోయిందని దుయ్యబట్టారు. మహాసభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.రజతోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు,ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలన్నారు. ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తిరిగి గెలిపించుకునేందుకు ప్రతి హాలో ఒక్కరూ సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎలక్షన్ ఎప్పుడు వచ్చినా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా కార్తీక్ రెడ్డిని గెలిపించుకుంటామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,ఎన్.రాము యాదవ్,రమేష్ ముదిరాజ్ లక్ష్మీరాజ్,అక్యం రఘు,బండ రాజేష్ యాదవ్ సోమ శ్రీనివాస్ గుప్తా,మైసిరెడ్డి,అరుణ్ ముదిరాజ్,శ్రీను అప్ప,రాజు,సురేష్,ఎల్ రాజు సరిత,మహేష్,ఆర్ కుమార్,బాల్ రాజ్, బి.వెంకటేష్,దుర్గాప్రసాద్, వెంకటరమణ,అశోక్ కుమార్,సోమ సందీప్ సునీల్ కిషోర్ భూదేవి అరుణ రెడ్డి, పుష్పమ్మ మమత అనిల్,బొంబాయి రవి,సింహాద్రి,రిషి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైన వరికుప్పలు..వాహనదారులకు తప్పని తిప్పలు..




**శివంపేట్,ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చిన్న గొట్టుముక్కల చౌరస్తా నుండి గోమారం వెళ్లే రహదారిలో రైతులు వరి కుప్పలు వరుసగా కనిపిస్తున్నాయి.వ్యవసాయ క్షేత్రంలో కల్లాలు కట్టుకోవాలని ప్రభుత్వం ఎన్ని సబ్సిడీలు ఇచ్చిన,ఎంత మంది ప్రాణాలు పోయినా యధావిధిగా రోడ్డుపైన వరి ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయి. రాత్రిలో వెళ్లే వాహన దారులకు ఎంతో ఇబ్బందికరంగా మారుతున్నాయి. వరికుప్పల వలన గతంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా జరిగాయి.ఇలాంటి చర్యలు పైన సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల పైన వరికుప్పలు ఖరాఖండీగా పోయవద్దని రైతులకు తెలియ చెప్పాలి.

## ఎన్ఐఆర్డీపీఆర్ ను ప్రైవేట్ పరం చేయొద్దు..

**ఎంప్లాయిస్ కోర్ కమిటీ సభ్యులు**




**రాజేంద్రనగర్,ఏప్రిల్15** రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్డీపీఆర్ ను ప్రైవేట్ పరం చేయకుండా చూడాలని ఎంప్లాయిస్ కోర్ కమిటీ సభ్యులు కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి,మాజీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,లను కోరారు.ఈ మేరకు వారు కిషన్‌రెడ్డి,బొక్క నర్సింహ్మా రెడ్డి,లను కలిసి ఎన్ఐఆర్డీపీఆర్ ప్రైవేట్ చేయకూడదని కోరారు.ఆ విషయంలో కేంద్ర మంత్రి స్పందించి తాను ఎన్ఐఆర్డీకి వస్తానని అన్నారు.ఆ విషయంపై మంగళవారం రాజేంద్రనగర్ బిజెపి కార్యాలయంలో కలసి మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,జోగి రవి, ఉన్నారు.

## భూ భారతి పోర్టల్‌తో భూ హక్కులు భద్రం

**శిల్పకళా వేదికలో భూభారతి పోర్టల్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,షబ్బీర్ ఆలీ**



**కామారెడ్డి,ఏప్రిల్15(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్‌తో భూ హక్కులు భద్రమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలు అన్నారు.మంగళవారం శిల్పారామం శిల్పకళా వేదికలో భూ భారతి పోర్టల్ ను సీఎం రేవంత్ రెడ్డి,షబ్బీర్ అలీలు ప్రారంభించారు.ఈ మేరకు జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..కేసీఆర్ బిఆర్ఎస్ పాలనలో చేసిన పదేళ్ల విధ్వంసానికి పరిష్కారం భూ భారతి అని వ్యాఖ్యానించారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టమని వివరించారు. దీంతో భూ సమస్యల సత్వర పరిష్కారం,రైతుల మేలు కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందన్నారు.ప్రజా పాలనలో ఇదొక చారిత్రక మార్పు వచ్చిందన్నారు.గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ధరణి ప్రజలకు శాపమైతే ప్రజల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారానికి భూభారతి వరం కానుందన్నారు. భూ భారతి చట్టంతో ప్రజల కష్టాలన్నీ తీరుతాయన్నారు.ఎన్నో తరాలుగా మహనీయులు,పేద ప్రజలకోసం చేస్తున్న పోరాటం, భూమికోసం భుక్తికోసం,విముక్తి కోసం ఎంతో మంది స్ఫూర్తితో వారి ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన చట్టమే భూభారతి చట్టమని వ్యాఖ్యానించారు.

సూర్య
బుధవారం 16 ఏప్రిల్ 2025

# బియ్యం ఎగుమతి విధానంపై వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒకరోజు సదస్సు

**ముఖ్య అతిథిగా హాజరైన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 15** తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారి ఫిలిప్ఫయన్స్ కు బియ్యం ఎగుమతి అవుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బియ్యం ఎగుమతి విధానం అన్న అంశంపై మంగళవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరు అయ్యారు. ఆయన మాట్లాడుతూ...దేశంలోనే వరి ఉత్పత్తిలో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు.ప్రస్తుత 2025-26 సంవత్సరంలో రాష్ట్రంలో సుమారుగా 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందని,ఇది ఒక రికార్డు అని చెప్పారు. ఈ ఘనతకు రైతుల కృషితో పాటు,అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ప్రకృతి సహకారం, నూతన వరి రకాలు అందుబాటులో ఉండటం కారణం అన్నారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతాంగాన్ని అభినందించారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందనీ..సన్న రకాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు పోను,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం పోను,కేంద్ర నిలువల కోసం సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపులు పోగా ఇంకా సుమారు 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రాష్ట్రంలో మిగులు ఉంటుందని ఆయన అన్నారు.



మిగులు ధాన్యం మార్కెట్ చేయడానికి అన్వేషన్లో భాగంగా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని ఫిలిప్పైన్స్ కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడాన్ని సదావకాశంగా తీసుకొని ఆ ప్రభుత్వంతో నేరుగా అవగాహన ఒప్పందం చేసుకున్నామని చెప్పారు.ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటియు -1010,ఐ.ఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని వీటికి ఫిలిప్పీన్స్లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు.వరి సాగులో ఇటీవల రైతాంగంలో ఆదరణ పొందుతున్న వరి నేరుగా విత్తే పద్ధతి(డిఎస్ఆర్) రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం (ఏడబ్ల్యుడి),తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. అదేవిధంగా ఎగుమతికి అనుకూలమైన వరి రకాలను ఉత్పత్తి చేయడానికి రైతులకు తగిన ప్రోత్సాహకాలు, ఎగుమతి దారులకు విధానపరమైన ప్రోత్సాహకాలు ఇస్తామని ఆయన ప్రకటించారు. అధునాతన బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో ఆధునిక రైస్ మిల్లును వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ. ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని..ఎన్నటికీ స్వయం సమృద్ధి సాధించే దేశం కాదు కాబట్టి ఆదేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్ గా గుర్తించి ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లయితే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరికినట్లేనని చెప్పారు. అంతేకాకుండా,ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతి దారులకు సరఫరా చేసినట్లయితే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని మంత్రికి సూచించారు. అఖిలభారత రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణారావు,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు,అపెడా అధికారులు, రైతు నాయకులు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం,వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు,వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత,ఇటీవల విశ్వవిద్యాల యం నియమించిన యుజిసి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ సమరేందు మహంతి ఎగుమతుల విధానం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం







**నిజాంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వి.ఎస్.టి.ఇండస్ట్రీ తూప్రాన్ మల్లారెడ్డి దవఖాన మేడ్చల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంగళవారం స్థానిక ఎస్ఐ బండి.రాజేష్,ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో బీపీ,షుగర్, కంటి, చెవి, గొంతు, వరిబీజం, రక్త వైద్య పరీక్షలు నిర్వహించగా గ్రామంలో సుమారు 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా టాబ్లెట్లను అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ. గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం శుభ పరిణయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మళ్లీ కొనసాగిస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగానే శస్త్ర చికిత్సలు ఆపరేషన్ చేయించడానికి వీలుగా మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత బస్సు ప్రయాణం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్న గ్రామస్తులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డీజి శ్రీనివాస్ శర్మ,రాజశేఖర్ రెడ్డి,దామోదర్ రావు,దేమే యాదగిరి,తిరుపతి గౌడ్,జిపి స్వామి తిరుపతి గౌడ్,శివ కుమార్, కైలాసం,లక్ష్మణ్ యాదవ్,తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, పంజా మహేందర్, చల్మేటినరేందర్,తమ్మలి రమేష్,సిద్ధ రాంరెడ్డి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,వై వెంకటేశం, తిరుపతి పంజా బాబు,బట్ట మహేష్ వినయ్ గౌడ్ గరుగుల శ్రీనివాస్,బండారి ఎల్లం మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్లు ఉమేష్,రఘు ప్రసాద్,సాయి సురమి,అభినవ్, చంద్రశేఖర్ అరుణ్ కాంత్ రెడ్డి,ప్రణీత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో టాయిలెట్లు ప్రారంభం



**రామాయంపేట,ఏప్రిల్15(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ రోటరీ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల పాఠశాలలో పుననిర్మాణ పనులు చేపట్టారు.పాఠశాలలో రూ.6.50 లక్షల నిధులతో 8 టాయిలెట్లు నిర్మించారు.రోటరీ క్లబ్ అధ్యక్షులు జస్వంత్ సింగ్,జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జస్విందర్ సింగ్,రోటరీ క్లబ్ డైరెక్టర్ యుగంధర్ పెనుబోలు మాట్లాడుతూ..రామాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల పునర్నిర్మాణ పనులు అంతర్జాతీయ రోటరీ క్లబ్ సంస్థ ద్వారా సేవా లక్ష్యంతో మెరుగైన సమాజం సంస్థ ఆధ్వర్యంలో శాంతి,ఆరోగ్యం,తల్లి,పిల్లల ఆరోగ్యం,నీరు,పారిశుద్ధ్యం,ఎడ్మలిన్ ఆర్థికాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిందని తెలిపారు.సురక్షితమైన పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులు విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలదని రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని,సమాజంలో పాఠశాలు అభివృద్ధి చేస్తూ మెరుగుపరచడంలో ఎల్లప్పుడూ రోటరీ క్లబ్ సంస్థ ముందుంటుందని వెల్లడించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజం కోసం రాష్ట్రం కోసం దేశం కోసం సమాజసేవ లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జస్విందర్ సింగ్,రోటరీ క్లబ్ డైరెక్టర్ యుగంధర్ పెనుబోలు,జిల్లా విద్యాధికారి రాధా కిషన్,బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలబాలికలకు 40 రోజుల క్రీడల శిక్షణ శిబిరం

**ప్రావీణ్యం గల శిక్షకుల చేత ప్రత్యేక శిక్షణ**

**విలువిద్య,వాలీబాల్,ఫుట్బాల్,సెటిల్,బ్యాట్మెంటన్‌లో శిక్షణ**

**తల్లిదండ్రులు,సంరక్షకులు క్రీడాశక్తిగల విద్యార్థులను పంపించగలరు**



**రామాయంపేట,ఏప్రిల్15(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని యువజ్యోతి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో విద్యార్థులకు,బాలబాలికలకు క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభించబడుతున్నదని కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 20వ తేదీ నుంచి ప్రత్యేక శిక్షణ కేంద్రాలలో వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.ప్రధానంగా చదువుతో పాటు క్రీడలు ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నాయన్నారు.రామాయంపేట పట్టణంలో గత 40 సంవత్సరాలుగా స్పోర్ట్స్ క్లబ్ స్థాపించి అనేకమందికి క్రీడలలో శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో పంపించడం జరిగిందన్నారు.ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా యువజ్యోతి క్రీడాకారులు ప్రతిభ చూపడమే కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్నారన్నారు.ప్రతి సంవత్సరం కూడా వేసవి శిభిరం స్పోర్ట్స్ అథారిటీ నుండి ప్రాక్టీస్ చేయించడం జరుగు తుందన్నారు.ఈ సంవత్సరం వాలీబాల్, ఫుట్బాల్,షెటిల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ,విలువిద్య క్రీడలలో శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించబడు తుందని తెలిపారు.ఆసక్తి గల తల్లిదండ్రులు సంరక్షకులు దరఖాస్తులు చేసుకొని స్పోర్ట్స్ క్లబ్ నియమ,నిబంధనలకు లోబడి క్రీడాకారులను, విద్యార్థులను చేర్పించవలసి ఉంటుందని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు 9000752850లలో సంప్రదించాలన్నారు.

## నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం




**నిజాంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## నిజాంపేట ఎస్ఐని సన్మానించిన దళిత సంఘాల నాయకులు...




**నిజాంపేట,ఏప్రిల్15(సూర్యరేఖ)** మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్,ను నిజాంపేట మండల దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాంతి భద్రతలకు ఆటంకాలు కలగకుండా నడుచుకోవాలని, మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్, జనగామ స్వామి,మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది





**కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..**
**రాష్ట్ర యూఎఫ్ఐడీ చైర్మన్,జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి**
**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం**

**రాజేంద్రనగర్,ఏప్రిల్15** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర యూఎఫ్ఐడీ చైర్మన్,జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చల్లా నర్సింహ్మారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి,రాష్ట్ర ఇన్‌చార్జీ సురభి దివేదిలతో కలిసి హాజరైన యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.యువజన కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలను వేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి లబ్ధిపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ బూతు స్థాయి వరకు కమిటీలు వేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఒక్కరికి లబ్ధిదారులకు చందేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోనే ఉంటూ పనిచేయాలని తెలిపారు.రాష్ట్రంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అనేక కొత్త పథకాలను ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.ప్రజా పాలన అంటే ఏమిటో కాంగ్రెస్ చేసి చూపిస్తుందన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీత వేస్తూ వారి అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జీలు రామచంద్రరెడ్డి అరవింద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అందే మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, హిందూజారెడ్డి, కృష్ణంరాజు,కొత్త కురుమ యశ్వంత్, నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు, అసెంబ్లీ అధ్యక్షులు మండల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధే ఎజెండా




**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,ఏప్రిల్15** రాజేంద్రనగర్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నానని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం,సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.శంషాబాద్ లోని కొత్వాల్ గూడ వద్ద జలమండలి ఆధ్వర్యంలో రూ.82.16 కోట్లతో హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్ వద్ద నిర్మించనున్న 20 ఎంఎల్‌డీ సామర్థ్యం గల ఎస్టీపీ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు,రూ.21.86 కోట్లతో 6 ఎంఎల్డీ సామర్థ్యం గల ఎస్టీపీ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలకు మంచినీరు అందించేందుకు చొరవతో పని చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నానని తెలిపారు.రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలు, తాగు నీటి వసతులు,వీధి లైట్స్ ఏర్పాట్లులలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంట్రాక్టర్లు ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆయన కోరారు. నియోజకవర్గంను ఓ మోడల్ గా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## ఎస్ సిసిడబ్ల్యూయూ-ఐఎఫ్‌టీయూలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల చేరికలు



**మందమర్రి,ఏప్రిల్15(సూర్య రేఖ)** మందమర్రి ఏరియాలోని సివిల్ కార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్స్ విభాగానికి చెందిన ఎనిమిది మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎస్సీసిడబ్ల్యూయు-ఐఎఫ్ టియులో చేరారు.మంగళవారం (ఎస్సీసిడబ్ల్యూయు-ఐఎఫ్ టియు) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్ కార్మికులకు కండువా కప్పి సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గజ్జి మల్లేష్ మాట్లాడుతూ. కాంట్రాక్ట్ కార్మికులను సింగరేణిలో ఏ ఒక్క కార్మిక సంఘం పట్టించుకోలేదని,సింగరేణిలో గత రెండు దశాబ్దాలుగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు సౌకర్యాల కొరకు ఎస్సీసిడబ్ల్యూయు-ఐఎఫ్ టియు సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికుల స్థితిగతులను ఎస్సీసిడబ్ల్యూయు -ఐఎఫ్ టియు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి 1995 సంవత్సరంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేసి నాటి నుంచి నేటి వరకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల తరఫున తీవ్రమైన కృషి చేసిందని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులను గోలేటి నుంచి మణుగూరు వరకు ఐక్యం చేసి మిలిటేన్సి పోరాటాలు పోరాటాలు చేయడం జరిగిందనీ,ఆ పోరాటాల ఫలితంగా అనేక హక్కులు సాధించటం జరిగిందని అన్నారు.జీవో ప్రకారం వేతనాలు,బ్యాంకు ద్వారా వేతనాలు,సీఎంపిఎఫ్, ఇన్సూరెన్స్,బోనస్,ఐడి కార్డు,డ్రెస్,అలాగే పని భద్రత ఏ కాంట్రాక్టర్ మారిన కార్మికులను తొలగించకుండా చర్యలు చేపట్టాలని కోరారు.మందమర్రి లాంటి ప్రాంతాలలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కార్మికవర్గానికి తెలుసునని అన్నారు.అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనత ఎస్సీసిడబ్ల్యూయు-ఐఎఫ్ టియుకు ఉందని,హక్కులు సాధించాలంటే కార్మికులంతా ఐక్యంగా పోరాడి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్ శ్రీను,పద్మ,స్వప్న,హారిక,రోజా,శ్రీలత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...




**నిజాంపేట,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** ఈ నెల 27న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈనెల 27న జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నిజాంపేట గ్రామ అధ్యక్షుడు నాగరాజు,మాజీ ఎంపీపీ సంపత్,మాజీ ఎంపిటిసి పున్న వెంకటస్వామి, లచ్చపేట రాములు గౌడ్,నాయిని లక్ష్మణ్,నరేందర్ నాయక్ బండారి,తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై దాన్యం ఆరబోస్తే చట్టప్రకారం చర్యలు



**రామాయంపేట,ఏప్రిల్15(సూర్య రేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆవరణలో రైతులకు ఎస్సై బాలరాజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాసంగి వరి పంటలు కోతకు వచ్చిన సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు రోడ్లపై దాన్యం ఆరబోసిన వాహనాదారులకు ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరిగిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేతాజీ విగ్రహ పునరుద్ధరణ..

**పాల్గొన్న అఖిలభారత సహా సంయోజక్ ధర్మ జాగారం**
**ఆర్ఎస్ఎస్ చెన్నై కేంద్రం ఏలే శామ్ కుమార్ జీ**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 15** హైదర్ గూడలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ పునరుద్ధరణ కార్యక్రమం నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిలభారత సహా సంయోజక్ ధర్మ జాగారం ఆర్ఎస్ఎస్ చెన్నై కేంద్రం ఏలే శామ్ కుమార్ జీ హాజరయ్యారు.ఈ కార్యక్రమం హైదర్ గూడ గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు.గతంలో గ్రామ ప్రజలందరూ కలిసి స్థాపించారన్నారు.52 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ విగ్రహ పునరుద్ధరణ చేశారు.ఈ కార్యక్రమంలో మేడం రామేశ్వరరావు,ఎన్.మల్లారెడ్డి,ఎం. కొమురయ్య,ప్రణవభక్త సమాజం అధ్యక్షులు ఎం.నరసింహ అశోక్, హరి ఎస్.శేఖర్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి,జయానంద్ రెడ్డి,గంగిడి సురేందర్ రెడ్డి,వనం శ్రీరాములు,బండారు నారాయణ మధుసూదన్ ఎన్.రమేష్ కాశీపతి గౌడ్ నరోత్తంరెడ్డి,పుల్లరెడ్డి,జయప్రకాష్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,రాజు ఎస్.దశ రథ్ విజయ్,కే.కృష్ణ,వనం నరసింహ శ్రీశైలం ధనంజయ హరి జగన్, శ్రీను సాయినాథ్ రెడ్డి,అజయ్ హరీష్, భరత్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సిరులు పండించే కొర్రమీను..

**కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు..**
**కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి..**
**ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం..**
**కొర్రమీను పెంపకంలో రాష్ట్రానికి జిల్లా ఆదర్శం కావాలి..**
**కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





**ఏప్రిల్ 15 భద్రాద్రి కొత్తగూడెం (సూర్యరేఖ)**సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు.. ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే .. తక్కువ పడినా కూడా ఇబ్బందే.. ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ మరియు వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు మూడు లక్షల యాభై వేల రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని, రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు. ఈ దాన అనేది ఆటోమెటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి మరియు విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెక్ట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్,చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు మరియు మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన మరియు సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం మరియు సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకం లో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్ మరియు జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకం లో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ మరియు ఆక్వా కనెక్ట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు మరియు ఏపిఎంలు సుమారు 400 మంది పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్స్ ఉత్సవాలు

**- విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ధ్యేయం**
**- వారిని ప్రోత్సహించేందుకే వివిధ పోటీల నిర్వహణ అన్న ప్రిన్సిపల్ దేవన్న**







**మంచిర్యాల, ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** నస్పూర్ విద్యానగర్ పరిధిలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ దేవన్న స్పష్టం చేశారు. వీటితో పాటు కరాటే, యోగాలాంటి వివిధ కార్యక్రమాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని ఆయన వివరించారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ సమ్మర్ హాలిడేస్ లలో పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల పిల్లలు ఎండకు బయటికి వెళితే ఎండ దెబ్బ తాకి వివిధ అనారోగ్యాల బారిన పడతారని అందుకే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష

**రాజాతోత్సవ సభకు ఖమ్మం రూరల్ మండలం నుంచి భారీగా తరలి రావాలి**
**బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 15 (సూర్యరేఖ)** ఈనెల 27వ (ఆదివారం) తేదీన, బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో, వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన చలో వరంగల్ సభను విజయవంతం చేద్దామని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన భారత రాష్ట్ర సమితి పార్టీకి ఈ సంవత్సరం 25 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ వజ్రోత్సవ సభను ఏప్రిల్ 27న వరంగల్ లో ఘనంగా నిర్వహించేందుః సన్నాహాలు ప్రారంభమయ్యాయి అని వివరించారు.పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశానుసారం, రజతోత్సవ సభతో, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్నా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా అఖండ విజయంతో గెలిపించాలని విన్నవించారు. పార్టీకి కట్టుబడి పార్టీ కచ్చితంగా ఉన్న నేతలకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, ఏ ఒక్కరు కూడా నిరాశపడవద్దని, మనకు, మన కుటుంబానికి ఇంటికి పెద్దన్నయ్యగా మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి వెన్నంటే నీడలా ఉండి నడిపిస్తారని, ఎవరు కూడా అధైర్యపడవద్దని చిన్న సమస్యలు ఉంటే మండల నాయకులకు లేదా, మన కుటుంబానికి పెద్దన్నయ్యగా ఉపేందర్ రెడ్డి కి విన్నవిం చాలని మనవి. టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవడం ప్రతి నాయకుడికి ప్రతికార్యకర్తకు గర్వకారమని అన్నారు. ఈ వజోత్సవం ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణానికి మార్గ దర్శ శక్తిగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో, గత పది ఏళ్లలో రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో రాష్ట్రాన్ని గాడి తప్పించిన విధానాలను ప్రజలకు తెలియజేప్పే బాధ్యత ఇప్పుడు పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ వజ్రా త్సవ సభలో బీఆర్ఎస్ ప్రస్థా నాన్ని, అభివృద్ధిని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల ముందుకు తీసు కళ్లేలా చక్కటి ప్రణాళికతో ముందుకు సాగాలని ప్రతి కార్యకర్తకు సూచిం చారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి భారీ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు వరం గల్ సభకు తరలిరావాలని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన రామ్ అక్షరేష్ అభినందించిన పలువురు ప్రముఖులు



**మంచిర్యాల,ఏప్రిల్ 15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనికి చెందిన నామిని రమేష్,మౌనికల కుమారుడు రామ్ అక్షరేష్ 8 నిమిషాల్లో 300 వాస్తవాలను పఠించడం ఇది ధృవీకరించడం ద్వారా గుర్తింపు పొందారు. తెలుగు సంవత్సరాలు, నెలలు,తిథులు,రాష్ట్ర రాజధానులు,జాతీయ చిహ్నాలు,గ్రహాలు, ఆవిష్కరణలు,చారిత్రక కట్టడాలు మరెన్నో సహా 300 వాస్తవాలను 8 నిమిషాల్లో పఠించడం ద్వారా అసాధారణ రికార్డు సృష్టించారు.ఈ అద్భుతమైన విజయం అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి చోటు సాధించింది.ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ భారతదేశ ప్రతినిధి బింగి నరేంద్ర గౌడ్,తెలంగాణ కోఆర్డినేటర్స్ డా.వేణు కుమార్,కే.రవి కుమార్,ల చేతుల మీదుగా అవార్డ్ ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రామ్ అక్షరేష్ ని అభినందించారు.

## అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి

**సంగారెడ్డి జిల్లా టివైజేఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు శేఖర్ ముదిరాజ్**



**అందోల్,ఏప్రిల్14(సూర్యరేఖ)**అంబేద్కర్ లాంటి మహనీయుడి ఆశయాలకు అనుసరించాలని సంగారెడ్డి జిల్లా టివైజేఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు శేఖర్ ముదిరాజ్ అన్నారు.సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన అంబేద్కర్ కు నివాళులర్పించారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేసిన అంబేద్కర్ స్ఫూర్తి నేటికీ ఆదర్శమన్నారు.అంబేద్కర్ లాంటి మహానీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులుగా సోతుకు ఉదయ్ కుమార్



**మందమర్రి,ఏప్రిల్15(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సోతుకు ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.నియామక పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా సోతుకు ఉదయ్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..పార్టీ పటిష్టతకు తన వంతుగా కృషి చేస్తానని,సేవాదళ్ సంస్థను బలోపేతం చేస్తానని,తనను కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.